# రాయచోటి ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్

**29 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం**

**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 29 కోట్లతో మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి సంబంధించి ఆసుపత్రి వైద్యాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య నూతన జిల్లాలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం ఎంతో శుభ పరిణామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నమయ్య నూతన జిల్లాకు 29 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని ఈ యూనిట్ నిర్మాణాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు మరియు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 07 డిసెంబర్ 2024


# నీటి సమస్య పరిష్కారానికి నూతన బోరు

**సంబేపల్లి, డిసెంబర్ 6:..ప్రభాతవార్త**

సంబేపల్లి మండలం, మోటకట్ల గ్రామంలో నీటి సమస్య పరిష్కరించేందుకు శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి నూతన బోర్లు వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పలు గ్రామాలలో బోర్లు వేసి మోటార్ బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి నీటి సరఫరా చేసేందుకు తమ వంతు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**సంబేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో నెలలో 10 మంది రైతుల సమస్యలను పరిష్కరిస్తే గ్రామాలలో రైతులకు సమస్యలు లేకుండా చేయవచ్చు అన్నారు రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ ఆక్రమణలు, ఫ్రీ హోల్డ్, మ్యుటేషన్, 22ఏ, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను పూర్తిగా రద్దు చేసి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధతో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.తీసుకున్న ప్రతి ఫిర్యాదుకు సంబంధిత అర్జీదారునికి రసీదు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యల పరిష్కరించాలన్నారు. ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి చాలామందికి తెలియదని ఈ సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించి భూ సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని వారికి అవగాహన కల్పించాలన్నారు. మీ భూమి మీ హక్కు డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు 33 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గ్రామస్థాయిలో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి.. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 6 నుండి 2025 జనవరి 8 వరకు రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందని ఈ కార్యక్రమంలో భూ సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఇకనుంచి భూ సమస్యలపై భాదితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య ను పరిష్కరించాలన్నదే మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

**ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా**

# భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**చిన్నమండెం, డిసెంబర్ 6 ప్రబతవార్త:**



ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి ప్రజల అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. ప్రజాదర్బార్‌కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

# స్టార్టప్‌లు నెలకొల్పే స్థాయికి విద్యార్థుల మేధస్సుపెరగాలి

**రాజంపేట పాలిటెక్ ఫెస్ట్‌లో జేసీ ఆదర్ష్ రాజేంద్రన్**

**రాజంపేట అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**



ఆకాశమే హద్దుగా సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకుని విద్యార్థులు స్టార్టప్‌లు నెలకొల్పే స్థాయికి తమ మేధస్సును పెంపొందించుకొని ఉత్తమ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పిలుపునిచ్చారు. సాంకేతిక విద్యను పూర్తిచేసుకుని వెంటనే స్టార్టప్‌లు ఎందరో విద్యార్థులు నేడు దేశంలో నెలకొల్పి ఉన్నత స్థాయికి చేరారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. జాతీయ రహదారిలోని రాజంపేట సమీపంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కడప రీజియన్ పాలిటెక్ ఫెస్ట్ ను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. అంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు ప్రపంచమంతా స్టార్టప్లపైనే చూస్తోందని అన్నారు. ఇలాంటి పాలిటెక్ ఫేస్ట్ లతో విద్యార్థుల్లో ఉన్న దాగి సృజనాత్మకత బయటికి వస్తుందని అన్నారు. ఇలాంటి సాంకేతిక సదస్సులను విద్యార్థులు సద్విని చేసుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు బహుమతులను కూడా ఏర్పాటు చేసి మంచి నిర్ణయం తీసుకున్నారని జెసి కొనియాడారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత సదస్సులో విద్యార్థులు 159 ప్రాజెక్టులు రూపొందించారని వివరించారు. 550 మంది విద్యార్థులు ఈ ఫెస్ట్ లో పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థుల నైపుణ్యం పెంచుకునేందుకు, భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు తమ నైపుణ్యాన్ని బయటపెట్టి దేశానికి పనికొచ్చేలా చేసేందుకు ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. రేపు కూడా సదస్సు జరుగుతుందని అన్నారు. ఈ సమస్యలో అద్భుత ప్రాజెక్టులను 29 ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ ఎస్వి రీజియన్ డైరెక్టర్ నిర్మల్‌కు మార్ ప్రియ, డిపార్ట్మెంటల్ పరిశీలకుడు సుబ్బారెడ్డి,వివిధ విభాగాల హెచ్ఓడీలు, ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు పాలన కొరకే గ్రామ రెవెన్యూ సదస్సులు

**నిమ్మనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన పేరుతో రెవెన్యూ అధికారులను ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి గ్రామీణుల రెవెన్యూ సమస్యలు తెలుసుకునేందుకు ఎంతో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. శుక్రవారం నిమ్మనపల్లె మండలం వెంగంవారిపల్లెలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అన్నమయ్య జిల్లాలోనే 69వేల ఎకరాలు ఫ్రీహోల్డ్ భూములు గత ప్రభుత్వ హాయాంలో గోల్‌మాల్ జరిగాయాన్నారు. మండలంలో తహశీల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది చాలా సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని మండల వాసులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని తమ భూముల సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రెవెన్యూపై 145అర్జీలు వెంగంవారిపల్లె పంచాయితీలో అందాయన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ బాలక్రిష్ణారెడ్డి, తహశీల్దార్ ధనంజనేయులు, ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి, పాలనాధికారి రమేష్, ఆర్ఐ అనంతలక్ష్మి, సర్వేయర్లు గోఫి, ఇంతియాజ్, మహేష్, ఏపిఓ మురళి, ఏపిఓ రమేష్, గ్రామ కార్యదర్శి నాగభూషణం పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం దృష్టికి సిద్దవటం గ్రామ సమస్యలు

**సిద్దవటం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**





మండల కేంద్రమైన సిద్దవటం బద్వేలు, ప్రధాన రహదారి, దిగువపేటలో గాంధీ వీధి వద్ద దెబ్బతిన్న కల్వర్టు మరియు రోడ్డు మరమ్మతులు చేయాలని దీని ప్రభావం వల్ల అటు వాహనదారులు, ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. కల్వర్టు తూఉలు పూర్తిగా చెత్తతో నిండిపోవడం వల్ల ఎగువ కొండ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల వర్షపు నీరు కల్వర్టులో వెళ్లకుండా రోడ్డుపై నుంచి ప్రవహించడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింది. ఈ సందర్భంగా గ్రామ మహిళా సర్పంచ్ భవనాసి నాగరాణి మాట్లాడుతూ రోడ్లు, కల్వర్టు పూర్తిగా దెబ్బతిని అటు ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బంది పడుతున్నారని రాత్రివేళల్లో ఎంతో మంది కిందపడ్డారని ఈ రోడ్డు మార్గాన దూర ప్రాంతమైన పట్టణాలకు వెళ్లే ప్రధాన రహదారి అని ఈ సమస్యను రోడ్డు భవనాల శాఖ వారికి అనేక మార్లు తెలిపినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని ఆమె తెలిపారు. అలాగే సిద్దటం ఫారెస్ట్ చెక్‌పోస్టు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఈ చెక్‌పోస్టు తొలగించడం వల్ల దూరప్రాంతాలైన విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లి ప్రయాణికులకు సమయం సమకూరుస్తోందని చెక్‌పోస్టు తొలగించమని ప్రజలు కోరారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెంటనే స్పందించి దెబ్బతిన్న కల్వర్టు, రహదారి మరమ్మతులకు మరియు ఫారెస్ట్ చెక్‌పోస్టు సమస్యకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ విషయాన్ని కడప పర్యటనలో భాగంగా వస్తున్న డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తున్నట్లు ఆమె తెలిపారు.

# ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**




జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై అన్యాయంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఏమి జరుగుతోంది ఎటువంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి అనే కేసుల పరిస్థితి తదితరాలపై కూడా కమిటీ సభ్యులు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వంలో జరిగినట్లు ఈ ప్రభుత్వంలో ఎవరిపైనా ఎటువంటి దాడులు జరగవన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసు కుంటామని మంత్రివర్యులు తెలిపారు. వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అన్నమయ్య జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సమస్య తిరిగి పునరావృతం కాకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు ముస్లింలకు మధ్య ఘర్షణ

**రాయచోటి డిసెంబర్ 6 ప్రభాతవార్త**



రాయచోటి లోని నేతాజీ క్లబ్ సర్కిల్ వద్ద అయ్యప్ప స్వాములకు ముస్లింలకు శుక్రవారం ఘర్షణ చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువురికి నచ్చజెప్పి ఇరువురిని అక్కడి నుంచి పంపి వేయడం జరిగింది. అయినప్పటికీ జనాలు ఒకసారిగా గుంపులు గుంపులుగా ఎక్కువగా గుమికూడి ఉండడంతో రాయచోటి పట్టణం అంతా పోలీస్ గస్తీ ఏర్పాటు చేసి జిల్లా అధికారులు పోలీస్ బందో బస్తు ఎక్కువగా నిర్వహించారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు డిఎస్పి కృష్ణమోహన్లు వీరితో పాటు మరో కొంత మంది జిల్లా పోలీసు అధికారులతో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు కూడా పాల్గొని రాయచోటిలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇరువురికి నచ్చ చెప్పారు.

# ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం

**కురబలకోట, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**



తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం తెట్టులో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని రెవెన్యూఅధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెట్టు గ్రామ సర్వేనెంబర్ 169లో 89సెంట్లు ప్రభుత్వ స్థలంలో పూర్వ నుంచి నీట కుంట ఉండగా ఆ కుంటను గత వైసిపిపాలనలో అప్పటి తెట్టు వేణుగోపల్‌స్వామి ఆలయ ఛైర్మెన్ జగన్నాదరెడ్డి అన్యాక్రాంతం చేసి చదును చేయించాడు. అందులో ప్లాట్లు వేసి విక్రయించినా ఆనాడు ఏ అధికారి పట్టించుకోలేదు. దీనిపై టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తెట్టు రెడ్డిశేఖర్ బయటపెట్టడంతో రెవెన్యూ అధికారులు స్పందించారు. తహశీల్దార్ తపస్విని, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులను స్థానికులు అభినందించడంతో పాటు నీలనిల్వ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రుపాయలు ఖర్చు చేస్తుంటే ఉన్నవాటిని ఆక్రమించేసి రియల్ ఏస్టేట్ వ్యాపారం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎద్దులవారిపల్లె రెవెన్యూ సదస్సులో 16 సమస్యలు

**తంబళ్లపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లె సచివాలయంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 16 సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తహసీల్దారు హరిప్రసాద్ తెలిపారు. ఉదయం 9 గంటలకే వీఆర్‌వో వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ తహసీల్దార్ హరిప్రసాద్‌లు హాజరై సమస్యల కోసం ఎదురు చూడసాగారు. గ్రామ సభకు పంచాయతీ పరిధిలోని రైతులు కేవలం 5 రెవెన్యూ సమస్యలు తీసుకురాగా పలు రకాల పింఛన్ల కోసం 11 మంది లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తహసీల్దారు హామీ ఇవ్వగా పింఛన్ల పంపిణీకి సహకరిస్తామన్నారు. ఎద్దులవారిపల్లె పంచాయతీలో భూముల రీ సర్వే చెయ్యకపోవడంతో సమస్యలు రాలేదని అధికారులు చెప్పుకొచ్చారు. మధ్యాహ్నం నుంచి రెవెన్యూ సదస్సు రైతులు లేక వెల వెల పోయింది. ఈ రెవెన్యూ సదస్సులో డీటీ రవీంద్ర, సర్వేయర్ నరేంద్ర, దేవాదాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్ట్ అధికారి రామరాజు, ఎంఈవో సురేష్, వీఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

# వీడని వర్షం-ఆందోళనలో రైతులు

**దువ్వూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**



మండల పరిధిలో గత మూడు రోజులుగా ప్రతి రోజు వర్షం పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం 58.2మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా, గురువారం 13.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తిరిగి శుక్రవారం సాయంత్రం దువ్వూరు మండలంలో భారీ వర్షం కురవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వరి, మినుము, కేపీ ఉల్లి పంటల రైతులు వర్షాలతో ఆందోళన చెందుతున్నారు. వీరిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**దువ్వూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కారానికే అని తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. శుక్రవారం మండల పరిధిలో బలక్‌వారి పల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎవరికైన భూమి సమస్యలు ఉంటే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని వాటిని పరిశీలించి రెవెన్యూ రికార్డుల ప్రకారం సరిచేస్తాం అన్నారు. ఇప్పుడు వచ్చిన భూ సమస్యలను 45రోజులలోగ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో మండల ప్రత్యేక అధికారి షేక్ ఇమ్రాన్, డిప్యూటి తహసీల్దార్‌లు వేణుగోపాల్ కరీముల్లా, సర్వేయర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన

**కలికిరి, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు రైతుల శ్రేయస్సే ధ్యేయంగా అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి శుక్రవారం కలికిరిలో విశేష స్పందన లభించింది. కలికిరి పంచాయతీ కె.రెడ్డివారిపల్లి గ్రామానికి సంబంధించి సచివాలయంలో తహసీల్దార్ మహేశ్వరీభాయ్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు, ప్రజలు తమ రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కొందరు రైతులు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి తమ సమస్యలు పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడుతుండేవారన్నారు. ఇలాంటి సమస్యలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఆయా పంచాయతీలలో నిర్వహించి సమస్యలపై ప్రజల నుంచి, రైతుల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని తక్షణమే పరిష్కరించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో 29 అర్జీలు వచ్చినట్లు తహసీల్దారు తెలిపారు. రెవెన్యూ సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావడంతో విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, కలికిరి పంచాయతీ సర్పంచ్ ఎల్లయ్య, కలికిరి మండల నోడల్ అధికారి జయప్రకాష్, కలికిరి పంచాయతీ ఈవో అశోక్, వీఆర్వోలు శిల్ప, గౌరీ, సురేష్‌కుమార్‌రెడ్డి, ఆదిలక్ష్మి, ప్రసాద్‌రెడ్డి, కలికిరి మండల సర్వేయర్ రెడ్డప్ప, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**సిద్దవటం, డిసెంబరు 6, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మండలంలోని వంతాటిపల్లి గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ జయసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని భూ సమస్యలు స్థల వివాదాలకు తావు లేకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని రైతుల నుంచి అర్జీలు స్వీకరించి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరసింహ ప్రసాద్, సర్వేయర్ సుదర్శన్, వీఆర్‌వో ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి, లక్ష్మిరెడ్డి, వీఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**ఓబులవారిపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లి మండలంలోని చిన్న ఓరంపాడు పంచాయతీలో ఉన్న అయ్యలరాజుపల్లి దలితవాడలో ఉన్న నిరుపేద దాసరి సుబ్రమణ్యంకు ఓబులవారిపల్లి మండలం సీనియర్ పాత్రికేయులు పాణ్యం చిన్నయ్య డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బియ్యం, పప్పు దినుసులు, కూరగాయలు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత భరతమాత ముద్దుబిడ్డ డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.సుబ్రమణ్యం, పంట నరసింహులు, శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**చాపాడు, డిసెంబర్ 06, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం మండలంలోని కేతవరం రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు వారి సమస్యలను అర్జీల ద్వారా అధికారులకు అందజేస్తే సమస్యను 45రోజులలో అధికారులు పరిష్కరించే బాధ్యత ఉంటుందన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

లక్కిరెడ్డిపల్లె; డిసెంబర్ 06 ,ప్రభాత వార్త



అనంతపురం హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో సిపిఐ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చిత్రపటానికి ఉపాధ్యాయురాలు శోభారాణి సిపిఐ నాయకులు ఓబులేసు సుదర్శన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుండే కుల వివక్షను, అణచివేతలను అనుభవించాడని తెలిపారు. దళితులు, అణగారిన వర్గాలకు ప్రత్యేక నియోజకవర్గాలను కేటాయించాలని, రిజర్వేషన్లను ఏర్పాటు చేయాలని, కుల వ్యవస్థను నిర్మూలించాలని గట్టిగా సమర్థించారని తెలిపారు. అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్ మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

పులివెందుల రూరల్, డిసెంబరు 6, ప్రభాతవార్త :



రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుని కర్తవ్యమని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధృవ కుమార్‌రెడ్డి, పులివెందుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 68వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభకు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి,తువ్వపల్లి రాజారెడ్డి, గుండ్రెడ్డి దీక్షిత్ రెడ్డి, ప్రసాద్ యాదవ్, సాయి కుమార్ తదితరులున్నారు.

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** పాత బస్టాండ్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి తొండూరు మండల వైఎస్సార్ సీపీ ఇంచార్జి వై.ఎస్. మదన్ మోహన్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వి. వర ప్రసాద్, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## దలవాయి పల్లెలో 57 అర్జీలు

పుల్లంపేట; డిసెంబర్ 6( ప్రభాతవార్త)

పుల్లంపేట మండలం దలవాయిపల్లె రెవెన్యూ సదస్సులో 57 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ అరవింద కిషోర్ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఇందులో రెవెన్యూకు సంబంధించి 9, హౌసింగ్ కు సంబంధించి 7, రేషన్ కార్డులకు సంబంధించి 38, పెన్షన్లకు సంబంధించి మూడు అర్జీలు వచ్చినట్లు ఆయన వివరించారు. ఉదయం రెవెన్యూ సదస్సు ప్రారంభం కాగానే సదస్సు హాజరైన ప్రజల కు ,ప్రభుత్వం పంపిన నివేదికను సిబ్బందిచదివి వినిపించారు. అనంతరం అర్జీలు తీసుకునే కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అధికారులకు భోజనాలు సమకూర్చడం కోసం ముగ్గురు నాయకులు దలవాయి పల్లెలోపోటీ పడడంతో అందరిని పక్కనపెట్టి అధికారులే సొంతంగా మధ్యాహ్నం భోజనాలను హోటల్ నుంచి తెప్పించుకోవడం ఇక్కడ విశేషం.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నివాళులు

వీరబల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సర్కిల్లో ఉన్న విగ్రహానికి విఆర్డిఎస్ చైర్మన్ సురేంద్రారెడ్డి, మండల ఎస్సీ నాయకులు సొరువు రామలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతు అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహా మేధావి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ రాజు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

తొండూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :



రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రామచంద్రుడు పేర్కొన్నారు. శుక్రవారం తొండూరు మండల పరిధిలోని తిమ్మాపురంలో రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. భూ ఆయన భూ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులను జరుపడం ప్రజలు, రైతులు వారికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు మంచి అవకాశం అన్నారు. ప్రజల వద్ద నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా సిబ్బంది ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, రీసర్వే డిటీ ఇ రాజేశ్వరి, మండల సర్వేయరు రాఘవేంద్ర, వీఆర్వో నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజా స్పందన లేని రెవెన్యూ సదస్సు

వీరబల్లి,డిసెంబర్ 06, ప్రభాతవార్త:



మండలంలో శుక్రవారం నుండి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రజా స్పందన కరువైది. మొదటగా గడికోట సచివాలయం వద్ద రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో సదస్సును, ప్రారంభించడం జరిగింది. ఈ సదస్సుకు పెద్దగా జనాలు ఎవరు రాకపోవడంతో దీంతో ప్రజా స్పందన కరువైంది. వచ్చిన జనాలు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చి మధ్యాహ్న సమయానికి తిరిగి వెళ్ళిపోయారు. అధికారులు మాత్రం సాయంకాలం ఐదు వరకు ప్రజల రాక కొరకు ఎదురుచూస్తూ తమ విధులు నిర్వహించారు. ఈ సదస్సు కార్యక్రమం మండల తాసిల్దార్ శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

వేంపల్లి, డిసెంబరు 6, ప్రభాతవార్త :



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని వేంపల్లి మండల తెదేపా కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి అన్నారు. శుక్రవారం భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వేంపల్లి నాలుగు రోడ్ల కూడలి నందుగల బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెదేపా నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల కన్వీనర్ సింగారెడ్డి రామముని రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని తెలిపారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారని కొనియాడారు. దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నిరంతరం ముందుకు సాగాలి. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు బాలస్వామి రెడ్డి, జగన్నాథరెడ్డి, ఎల్ బి ఆర్, నామా వేమకుమార్, డక్క రమేష్, మహమ్మద్ ఇనయతుల్లా, పూల బక్షు, రామచంద్ర, బాల వెంకటరెడ్డి, ఈశ్వరయ్య, ఎక్స్ ఆర్మీ శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ మేధావి అంబేద్కర్



బద్వేల్ అర్బన్ డిసెంబర్ 06 ప్రభాతవార్త :

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 68,వ వర్ధంతి పురస్కరించుకొని బద్వేల్ పట్టణం నెల్లూరురోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ ఉద్యోగుల సమాఖ్య, దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఉద్యోగుల సమాఖ్య తరఫున బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్రపల్లి ఓబయ్య, రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం లు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత జాతి బహుజనల ముద్దుబిడ్డ, మానవతావాది నిరాడంబరుడు, వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటసుబ్బయ్య, జాల గురయ్య. చిన్న బాబు, ప్రసాద్ గారు ఒసూరి భాస్కర్, సగిలి బాలయ్య రంగనాయకులు, శ్రీనివాసులు, నాయకులు పాల్గొనడం జరిగినది.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

సుండుపల్లి, డిసెంబర్06, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్, ఉమ్మడి కడపజిల్లా జనసేన మాజీ సోషల్ జస్టిస్ సభ్యులు షేక్ సలీమ్, మాజీ సర్పంచ్ తలారి రాజగోపాల్, యస్‌సి నేత చంద్రమౌళి, బీసీ నేత గంతల చెన్నకృష్ణ, ఎంఆర్‌పియస్ నేత మహాదేవ,మాలమహానాడు కె వి రమణ, వీరనాగయ్య,పలువురు వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్ఫూర్తిని ఆయన మన భారత దేశానికి బడుగు బలహీన వర్గాలకు అందించిన సేవలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోపల్లెలో రెవెన్యూ సదస్సు

రాజుపాళెం,డిశంబరు06,ప్రభాతవార్త.



మండల పరిధిలోని గోపల్లె గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు తాసిల్దార్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.ఈసందర్బంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన, భూముల సమస్యలను సదస్సులో పరిష్కరించుటకు మీగ్రామాలకు వచ్చామని ఎలాంటి సమస్యలు ఉన్నా సభకువచ్చి సంభంధిత అధికారులకు దృష్టికి తెచ్చి పరిష్కరించుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు సంబంధించిన 6 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హుశేన్‌రెడ్డి, సర్వేయర్ విజయభాస్కర్, రెవిన్యూ అధికారులు తదితరలు పాల్గోన్నారు.

## చికిత్స పొందుతూ 108 డ్రైవర్ మృతి

రామాపురం: డిసెంబర్ 06 ప్రభాతవార్త

కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్డు లోని రెండో మలుపు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 108 డ్రైవర్ రమేష్ బాబు (35) శుక్రవారం చికిత్స పొందుతూ కడప రిమ్స్ లో మృతి చెందినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్ఆర్ జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం( గ్రామానికి) చెందిన ఎస్ రమేష్ బాబు 108 వాహనంలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వైఎస్ఆర్ జిల్లా కడపలో 108 వాహనం మరమ్మతులు చేయించుకుని తిరిగి వాహనంలో ములకలచెరువుకు వస్తూ ఉండగా గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో రెండవ మలుపు వద్దకు రాగానే ఆవులు రోడ్డుకు అడ్డంగా రావడంతో వాటిని తప్పించబోయి సైడ్ ఉన్న డివైడర్ కొండను ఢీకొంది. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రీమిక్స్ కు తరలించారు. శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. మృతునికి రెండు సంవత్సరాల క్రితం వివాహం అయింది. మృతిని శవపరీక్ష నిమిత్తం శవాన్ని బంధువులకు అప్పగించి ఈమెకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం



కమలాపురం, డిసెంబరు 6, ప్రభాతవార్త:

కమలాపురం కార్యకర్తలే మా బలం మాకు అండ అని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయం ఆవరణలో నియోజకవర్గ స్థాయి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా టీడీపీ సీనియర్ నాయకుడు తిమ్మారెడ్డి మృతికి మరియు మృతి చెందిన టీడీపీ కార్యకర్తల ఆత్మకు శాంతి కలగాలని సంతాపం తెలిపారు. మొదటగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ ప్రతి టీడీపీ కార్యకర్త కల 20 సంవత్సరాల తరువాత నెరవేరిందని మీ అందరి పట్టుదల కృషి శ్రమతో తెదేపా ఎమ్మెల్యేగా గెలిచానని మీకందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కొన్ని చోట్ల వద్దు రంగు మారాయని వాటిని ప్రభుత్వం తరుపున కొనే విధంగా అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా వాసుదేవరెడ్డి, దివాకర్‌రెడ్డి, జంపాల నరసింహారెడ్డి, ఆరు మండలాల కన్వీనర్లు రాఘవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గంగిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, గంధం మోహన్‌బాబు, చెన్నూరు శివారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంప్రసాద్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంప్రసాద్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్, స్థానిక టీడీపీ నాయకులు రెడ్డి కరీం, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

రైల్వే కోడూరు డిసెంబర్ 06 ప్రభాత వార్త.



రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న రాజ్యాంగ రూపకర్త బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధింతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రైల్వే కోడూరు వైసిపి తాజా మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు,రామిరెడ్డి ధ్వజారెడ్డి,పుల్లంపేట జడ్పిటిసి దార్ల రామనాథం,విజయ్ కుమార్ రెడ్డి,మైనార్టీ నాయకులు ముజీబ్,కోడూరు మస్తాన్,జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఆధ్వర్యంలో ఘనంగా వర్దింతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో అంబేద్కర్ ఒక అభ్యుదయ భావాల కలిగిన ఉన్నత నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు తిప్పన దుర్గయ్య,వైయస్ కరిముల్లా,బత్తల సుబ్రహ్మణ్యం, బొంపల్లి నాగరాజా,సర్పంచులు ఆనాల కవితా చెంగల్రెడ్డి,దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బు రామరాజు,దార్ల చంద్రశేఖర్,యజ్ఞం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

మదనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

భూసమస్యల పరిష్కారంపై గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని కొత్తవారిపల్లెలో మీభూమి-మీహక్కు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో రైతుల భూములు రీ సర్వే పేరుతో అనేక అవకతవకు జరిగాయన్నారు. హక్కుదారుల భూములను మరొక్కరి పేరులతో పట్టాదారు పాసు పుస్తకాలు చేసి రైతులకు అన్యాయం చేశారన్నారు. ఇలాంటి అవకతవకలను సవరించడానికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెవెన్యూ సదస్సుల పేరుతో అధికారులే మీ వద్దకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి అమరనాథ్‌రెడ్డి, తహశీల్దార్ ఖాజాబీ, సర్పంచ్ మహేష్, వివిధ శాఖల అధికారులు, విఆర్‌ఓలు, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మార్గదాత అంబేద్కర్ : ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే

రాజ్యాంగ రచనల ద్వారా కోట్లాది మంది భారతీయులను నడిపిస్తున్న మహామార్గదాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా కొనియాడారు. రూరల్ మండలంలోని జిఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాల నందు ప్రిన్సిపాల్ ఓబులేసు అధ్యక్షతన అంబేద్కర వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బాస్ మైనార్టీ యూత్ కన్వీనర్ టిఎ.ఫీర్‌బాషా, పోతబోలు రెడ్డప్ప, నీరుగట్టురమణ, ముత్యాలమోహన్ తదితర బాస్ నాయకులు పాల్గొన్నారు. బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఆధ్వర్యంలో పట్టణంలోని దిగువకమ్మపల్లె అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. పలువురు నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా నిమ్మనపల్లెలో అంబేద్కర్ వర్ధంతి

నిమ్మనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 68వ వర్థంతిని నిమ్మనపల్లె బస్టాండులో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవాసంస్థ నిర్వాహకులు సహదేవ, ఆర్‌జె.వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముభారక్, నాయకులు లక్ష్మన్న, ఎర్రయ్య, జయన్న ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

రామసముద్రం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్థంతి మండలంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో మాలమహానాడు అధ్యక్షులు టి.క్రిష్ణప్ప అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై వివరించారు. కొవ్వొత్తుల వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు అధ్యక్షులు టి.క్రిష్ణప్ప, బాలాజి, భాస్కర్, క్రిష్ణప్ప, కొమ్ము నారాయణస్వామి, అంబరీష్, మెకానిక్ వెంకటేష్ గంగాధర్, చంద్రప్ప, శివ, బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లెలో పర్యటించిన భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, డిసెంబరు 6, ప్రభాతవార్త:



మైలవరం మండలం అయ్యవారిపల్లె గ్రామంలో శుక్రవారం జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీ చౌడేశ్వరీదేవి పంచలోహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



బద్వేలు అర్బన్, డిసెంబరు 06 ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ ప్రదాత, దేశ పాలన మార్గదర్శకాల విధాత డాక్టర్ బాబాసాహెబ్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ సమాజంలో కుల అసమానతలను పోగొట్టేందుకు డా॥ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ డైరెక్టర్ సుందరరామిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయిక్రిష్ణ, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, యద్దారెడ్డి, బంగారు శీనయ్య, సింగమాల వెంకటేశ్వర్లు, సింగసాని శివయ్య, పంగా చెన్నక్రిష్ణారెడ్డి, తోటా నాగేశ్వరరావు, సరిటాల మౌలాలి, సి.నారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయుని కర్తవ్యం

ఖాజీపేట, డిసెంబర్ 06, ప్రభాతవార్త:

ఖాజీపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ అంబేద్కర్ 68వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ గున్నంపాటి వెంకటరమణ మాట్లాడుతూ స్వయం కృషి, స్వీయ ప్రతిభకు అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనమన్నారు. కుల వ్యవస్థ నిర్మూళన కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. తాను స్వయంగా శారదా కబీర్ అనే బ్రాహ్మణ స్త్రీని రెండవ వివాహం చేసుకొని కులాంతర వివాహాలను ప్రోత్సాహించారని అన్నారు. అంబేద్కర్ అందరి వాడు కానీ కొందరు ఆయనను కొందరి వాడుగా చిత్రీకరించి ఆయన ప్రతిష్టను తగ్గించడం శోచనీయం అని విచారణ వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం అనే నాలుగు స్థంబాల మీద స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే నాలుగు దూలాల మీద భారత రాజ్యాంగ సౌధాన్ని అంబేద్కర్ నిర్మించారని ఈ సౌధాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుని మీద ఉందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాష తదితరులు పాల్గొన్నారు.



## లోక కళ్యాణం కోసమే తిరుమలకు పాదయాత్ర

ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి



రాజంపేట అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్

ప్రజలు శాంతి, సౌభాగ్యాలతో బాగుండాలనే ఉద్దేశంతోనే లోక కళ్యాణ్ కోసం తాను ప్రతి సంవత్సరం తిరుమలకు పాదయాత్ర చేస్తున్నట్లు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. తిరుమల పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆకేపాడు సమీపంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో అమర్నాథరెడ్డి దంపతులు వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ,రైల్వేకో డూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు, కళ్యాణోత్సవం అనంతరం అన్నదానం చేసి ఆ తర్వాత శ్రీవారి పాదయాత్రకు బయలుదేరారు మార్గమధ్యంలో మాజీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అమర్నాథ్ రెడ్డికి స్వాగతం పలికారు. అన్నమాచార్య విద్యాసంస్థల వద్ద వైస్ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యోగేశ్వర్ రెడ్డిస్వాగతం పలికారు. అనంతరం మున్నూరు ఉదయగిరి ఎల్లమ్మ ఆలయంలో బస చేశారు ఎల్లమ్మకు గ్రామదేవతకు పూజలు నిర్వహించి అనంతరం బయలుదేరారు. పాదయాత్ర ముఖ్య ఉద్దేశం భక్తులలో ఆధ్యాత్మికత భక్తి భావం పెంపొందించడం కూడా ప్రధాన కారణం అన్నారు. తిరుమల పాదయాత్ర చేస్తున్న అన్నమయ్య కాలిబాట ఎప్పుడైనా టిటిడి చేపట్టి అభివృద్ధి చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన డాక్టర్ అంబేద్కర్

వేంపల్లి, డిసెంబరు 6, ప్రభాతవార్త :



దేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకు భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారని ఏపీసీసి ముఖ్య అధికార ప్రతినిది తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వేంపల్లిలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, అయిచర్ రమణ, వినయ్, వెంకటేష్, మాస్, బాలం సుబ్బరాయుడు, ఆరుశేర్ల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులకు అర్జీల వెల్లువ

పీలేరు డిసెంబర్ 06 ప్రభావతవార్త:



మండలంలోని మేళ్లచెరువు పంచాయతీలో శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి అర్జీలు విలువల వచ్చాయి అధికంగా భూ వివాద సమస్యలు మెడిటేషన్‌లకు అధికంగా వచ్చాయి ఈ సందర్భంగా తహశీల్దార్ భీమేశ్వరరావు మాట్లాడుతూ రైతుల నుంచి అధికంగా బ్యూటిషన్ల కోసమే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు ఇమిటేషన్ల కోసం 50 బియ్యం కార్డులు కోసం రెండు, సర్వేకు సంబంధించి ఐదు, ఇళ్ల మంజూరుకు 14 ,భూముల కోసం రెండు ఖిఅసైన్డ్ భూముల కోసం 9ఖి ఇతర రెవెన్యూ సమస్యల కోసం 19 అర్జీలు వచ్చాయని ఎమ్మార్వో తహసిల్దార్ వివరించారు ఈ సమస్యలన్నింటిని సత్వరం పరిష్కరించు పరిష్కారం చూపుతామని తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు తెదేపా సీనియర్ నాయకులు రాజగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులు

మైదుకూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులు అర్పించిన ఎస్టియు నాయకులు.ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని,సమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఎస్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యాపరాల వెంకటసుబ్బయ్య,సీనియర్ నాయకులు మీసాల మునెయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## 14న నీటి సంఘాల ఎన్నికలు

పుల్లంపేట :డిసెంబర్ 6( ప్రభాతవార్త)

పుల్లంపేట మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఈనెల 11న నోటిఫికేషన్ పుల్లంపేట మండల సాగునీటి సంఘాల ఇన్చార్జి ఏఈ వినోద్ శుక్రవారం ఒక ప్రకటంలో తెలిపారు. మండలంలో మొత్తం 10 చెరువులకు, రెండు ఆయకట్టు కాలువలకు ఈ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఎన్నికల జరిగే చెరువుల పేర్లను ఆయన క్రింది విధంగా వివరించారు. అనంతసముద్రం పెద్ద చెరువు, వత్తలూరు చెరువు, దేవసముద్రం చెరువు, దొండ్లపల్లి చెరువు, పుల్లంపేట చెరువు, అగ్రహారం చెరువు, చిన్నక్కపల్లి చెరువు ,రామసముద్రం చెరువు ,రెడ్డి పల్లె చెరువు, రంగంపల్లి చెరువు, పుల్లంపేట ఆయకట్ట కాలవ, కోనయ్య గారి పల్లె ఆయకట్టు కాలువ అని ఆయన పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీన ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.

### ఓటర్లజాబితా తయారీ తాసిల్దార్

సాగునీటి సంఘాలలో ఎన్నికల్లో ఓటర్ల జాబితా తయారు చేసేది తాసిల్దార్ అని నీటిపారుదల శాఖ రైల్వే కోడూరు డి ఈ యాదవ్ ప్రభాతవార్తకు శుక్రవారంతెలిపారు. సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాలో తప్పులున్న విషయాన్ని ప్రభాత వార్త నీటిపారుదల శాఖ డిఈ దృష్టికి తీసుకురాగా ఎన్నికలు నిర్వహించే వరకే మా డ్యూటీ అని ఓటర్ల జాబితా తయారీ అంతాతాసిల్దార్ బాధ్యతని యాదవ్ వివరించారు. అయితే పుల్లంపేట మండలంలో కొన్ని నీటి సంఘాల ఓటర్లుజాబితాలో తప్పులు తడకగా ఉన్నట్లు కొందరు రైతులు పేర్కొంటున్నారు. చనిపోయిన వారి రైతుల పేర్లు అందులో ఉన్నాయి అని మరి కొన్ని అమ్మిన వారి పేర్లు ఇంకా కొన్ని రకాల గా అనర్హుల పేర్లు ఉన్నాయని వాటినితొలగించి అసలు సిసలైన భూమి యజమానులను ఓటర్లుగా నమోదు చేయాలని మండలంలో రైతులు కోరుతున్నారు.

## అంబేద్కర్ 68వ వర్ధంతి

మైదుకూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త:



మహనీయులు భారత రాజ్యాంగం నిర్మాత దేశప్రజల ఆశాజ్యోతి దళితుల ముద్దు బిడ్డ బి.ఆర్.అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్బంగా మైదుకూరు ఆర్ ఆర్‌టిసి బస్టాండ్ నందు ఉద్యోగస్తులు ఘన నివాళులు, ఈ కార్యక్రమంలో జి. విజయమ్మ,యస్.టి.ఐ యం.ఉమాదేవి,బి. శ్రీరాములు, జనరల్ ఏ.డి.సి. యం. లక్ష్మయ్య, యస్.నాగరాజు, శ్యామల, యస్.యం.డి. రఫి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

రైల్వేకోడూరు,డిసెంబర్ 06,ప్రభాతవార్త:



రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లిలో శ/క్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఘనంగా తాసిల్దార్ మెహబూబ్ చాంద్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క భూమి కలిగిన రైతులు వారికి అవసరతలు ఉన్న భూ సమస్యలను రెవెన్యూ సదస్సు ద్వారా విజయవంతంగా చేసుకోవచ్చని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వారిని సమస్యలను ఇక్కడే పరీక్షించుకోవచ్చు అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ వీఆర్వోలు సర్వేర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నిలబెడదాం






బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 06 ప్రభాతవార్త:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్, మండల అధ్యక్షులు కలివేల రాజశేఖర్లు, విగ్రహ కమిటీ సభ్యులు, ఎంపిడిఓ వెంగమునిరెడ్డి, ఈఓపిఆర్డి రంగయ్య, ఏపిఓ హరి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతికి నివాళులర్పించడమంటే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, రాజ్యాంగం ఒక రక్షణ కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి భాస్కర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమిరెడ్డి పల్లి నారాయణ, చెన్నరాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిరెడ్డి పల్లి చలపతి, గంగయ్య, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, జగజీవన్ రావ్, హరి, నరసింహ, ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి సోమిరెడ్డిపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

పీలేరు డిసెంబర్ 6 ప్రభాతవార్త



నియోజకవర్గంలోని కలికిరి క్రాస్ రోడ్ నందు శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు. అధికార ప్రతినిధి. ఎస్.టి.డి హరి ఆధ్వర్యంలో. మాల మహానాడు నాయకులు. కలిసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్. టీచర్ ప్రసాద్. బాలు. డక్కా శ్రీనివాసులు. సహదేవ బ్యాంకు గుంటి. సహదేవయ్య మరికుంటపల్లి గుంటి కృష్ణ. చంద్ర. సందీప్. రెహమాన్. సతీష్. కుమార్. ఎం శ్రీనురెడ్డి ప్రసాద్. తదితరులు పాల్గొనడం జరిగింది.

## భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు



గాలివీడు, డిసెంబర్ 6(ప్రభాతవార్త):

మండలంలో నెలకొన్న భూసమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యూ గ్రామసభల ప్రత్యేకాధికారి డీఎస్ఓ రఘురాం పేర్కొన్నారు. మండలంలోని వెలిగల్లు గ్రామ సచివాలయంలో తహసీల్దార్ భాగ్యలత ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూములకు సంబంధించిన రైతులు అందించే అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. తన పరిధిలో వీలుకాని సమస్యలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. రెవెన్యూ గ్రామసభలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ వేణుగోపాల్రెడ్డి పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్రెడ్డి, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ మహబూబ్బాషా, పంచాయతీ, దేవాదాయ, అటవీ శాఖ, ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణ దార్శనికుడు అంబేద్కర్

గాలివీడు, డిసెంబర్ 6(ప్రభాతవార్త):



బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని దళిత హక్కుల పోరాట సమితి వీరభద్ర స్మరించుకున్నారు. శుక్రవారం మండలంలోని చుక్కవాండ్లపల్లెలో డీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయం పాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా, సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడంలో బాబాసాహెబ్ కనపరిచిన దార్శనికత మహోన్నతమైనదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీహెచ్పీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం



ప్రొద్దుటూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైసిపి నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశ ప్రజల తలరాతలు వ్రాశారని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం హక్కులు బాధ్యతలను భారత రాజ్యాంగంలో పొందుపరిచి ప్రతి ఒక్కరి జీవనశైలిని సుఖ సంతోషాలతో గడిపేలా రచించిన బహు ప్రజ్ఞాశాలి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు గుర్రం లావణ్య సత్యం లక్ష్మీదేవి వైసిపి నాయకులు చౌడం రవి గుర్రం రవి ప్రకాష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ దృష్టికి పట్టణ సమస్య

ప్రొద్దుటూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త



పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దృష్టికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్, కౌన్సిలర్ ఎస్ ఇర్ఫాన్భాష తెచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన కమిషనర్ ను కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలోని అనేక సమస్యల గురించి కమిషనర్కు వివరించారు. అనంతరం కమిషనర్తో పాటు ప్రాంతాలను ఆయన పర్యటించినట్లు తెలిపారు. పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ ఇర్ఫాన్ రమేష్ కోరినట్లు తెలిపారు.

# గ్రామ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు

ప్రొద్దుటూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త




గ్రామంలోని సామాజిక, భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ సదస్సులను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలు అన్నింటికీ పరిష్కార మార్గం చూపడానికి ఈనెల 6వ తేదీ నుండి వచ్చేనెల జనవరి 8వ తేదీ వరకు గ్రామాలు, మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజలు, రైతులు వారి సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు. అలాగే ప్రతి ఇంటికి వీఆర్వో, ఆర్ఐ, తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది రికార్డులతో వచ్చి ప్రజలకు అవసరమైన వివరాలను తెలియజేస్తారని వాటిని పరిశీలించి ఏవైనా మార్పులుంటే వాటిని విచారణ చేసి సరి చేస్తారని వివరించారు. భూ రికార్డులకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు పరిశీలించుకున్న తర్వాత ప్రజల నుండి ఆమోదపత్రం కూడా తీసుకుంటామన్నారు. గ్రామ సభల్లో రెవెన్యూ సిబ్బంది అర్జీలకు స్వీకరించి ఫిర్యాదుదారునికి రసీదు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు. అలాగే పట్టాదారు రైతు ఆధారు నెంబరు, ఫోన్ నెంబరు, సర్వే నెంబరు లాంటి అంశాలను పరిశీలించుకోవచ్చునని తెలిపారు. ఏదైనా పొరపాట్లు దొర్లితే వాటిని అక్కడికక్కడే మార్పులు చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పులు దొర్లినా వాటిని మార్పులు చేస్తామన్నారు. గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు నిశితంగా పరిశీలించి సమస్యలకు 45 రోజులు లోపల పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రామసభల్లో పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిలానీ బాష, మహ్మద్ గౌస్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చౌడం వెంకట కొండయ్య, టిడిపి నాయకులు పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఎంఓసి గ్రాండ్ ఫైనల్ సీజన్ 5

కడప కార్పొరేషన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



విద్యార్థిదశ నుండే మధురమైన మాట తీరును అలవర్చుకోవాలని, ప్రియభాషణం కలిగి ఉండాలని, పెద్దలను తల్లిదండ్రులని గౌరవించడం, చక్కని ఎదుగుదలకు కారణమవుతాయని ఆర్డిఓ జాన్ ఎర్విన్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కడప కృష్ణాపురం నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో మాస్టర్ ఓ ఓటర్ గ్రాండ్ ఫైనల్ సీజన్ 5ను ఆర్డి హెడ్స్ నరేష్, రూప్ కోస్, భారతి, కడప జిల్లా ఏజీఎంలు శ్రీనివాసులు, చెన్నకేశవరాజు, నజీర్, శంకర్ రెడ్డి, కిరణ్ కుమార్రెడ్డి, కడప జిల్లా ప్రిన్సిపల్స్, ఆర్ఐలు రామకృష్ణశర్మ, మల్లికార్జున ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో జాన్ ఎర్విన్, ఏజీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ మాట మనిషికి దేవుడు ఇచ్చిన వరమని, ఆ కలను అందిపుచ్చుకొని ఎన్నో విజయాలు సాధించవచ్చు అన్నారు. విద్యార్థిని విద్యార్థులంతా చక్కని విద్యతో, క్రమశిక్షణతో మెలిగి మంచి విద్యా అభ్యసించి ఉన్నతిని పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీజాన్ శిల్ప, కడప జిల్లా కోఆర్డినేటర్లు సంపత్, వినోద్ కుమార్, ఎఓ పుత్త రెడ్డయ్య రెడ్డి, భార్గవ రెడ్డి సాఫ్ట్ స్కిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం



ప్రొద్దుటూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త

బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మైదుకూరు రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నారంటే మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరూ వాళ్లకు రావాల్సిన హక్కులు పొందుతున్నారంటే అది అంబేద్కర్ పుణ్యమేనని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలిపోతుల సుదర్శన్, భాస్కర్ పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీకొన్న ద్విచక్ర వాహనం : ఇద్దరు మృతి

మదనపల్లి క్రైమ్, డిసెంబర్ 6 ప్రభాతవార్త.




ద్విచక్ర వాహనం డివైడర్ ను ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందక ఒకరు గాయపడిన సంఘటన శుక్రవారం మదనపల్లిలో చోటుచేసుకుంది. మదనపల్లి ఒకటో పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బి కొత్తకోట మండలం తుమ్మలగుంట పంచాయతీ కృష్ణారెడ్డి కుమారుడు నరేష్ కుమార్ రెడ్డి(25), మదనపల్లి పట్టణం నీరు గట్టు వారి పల్లి మాయాబజార్ కు చెందిన లేట్ సిద్ధరామిరెడ్డి కుమారుడు దామోదర్ రెడ్డి (25), మహేంద్ర(25)లు చేనేత కార్మికులుగా జీవనం సాగిస్తున్నారు. వీరు ముగ్గురు గురువారం రాత్రి అంగళ్లులో జరిగిన వివాహానికి వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున తిరిగి ద్విచక్ర వాహనంలో మదనపల్లి వస్తు అమ్మ చెరువు మిట్ట సమీపంలో రోడ్డు డివైడర్ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో నరేష్ కుమార్ రెడ్డి అక్కడికక్కడే దుర్మరణం చెందగా, దామోదర్ రెడ్డి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తీవ్ర గాయాలైన మహేందర్ ను జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్సలు కొనసాగించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రిఫర్ చేశారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఒకటవ పట్టణ సిఐ ఎరిసావల్లి సంఘటన స్థలానికి వెళ్లి, మృతదేహాలను శవ పరీక్షలు నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఏపీ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడిగా చెంచుల డేవిడ్

కడప కార్పొరేషన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షుడిగా చెంచుల డేవిడ్ సత్యరాజును ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ తెలిపారు. పాలెం సంజీవయ్యను గౌరవ అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. శుక్రవారం కడపలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు చెంచుల డేవిడ్ సత్తిరాజు మాట్లాడుతూ సంఘంకు చేసిన సేవలను గుర్తించి నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు విజయ శేఖర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం జమ్మలమడుగు యూత్ అధ్యక్షులు జె.దీపక్, బీసీ నాయకులు భాస్కర్, జయరాజు, మల్లికార్జున, కానాల సతీష్ కుమార్, గంగాదేవి, ఉమాదేవి, లక్ష్మీదేవి, గంగ, బత్తల ప్రవీణ్ కుమార్, ఎల్లయ్య, సంతోష్, జ్యోతి, కార్తీక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్కి ఘన నివాళులు



మైదుకూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కడప రోడ్డు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పిచ్చపాటి మునిశేఖర్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్, బి.పి సుధాకర్ రెడ్డి, బి.ఎన్ శ్రీను, ఆకుల క్రిష్ణ,ఆర్. శ్రీనివా సులు,గుండం రాజు సుబ్బయ్య, ఏ.పి రవీంద్ర,ధనపాల యుగంధర్,ధనపాల రవి, కటారి క్రిష్ణ,కోన సుబ్బారావు,యాపరాల చిన్న, మోపూరి వెంకటరమణ,మాదం మునెయ్య, మాచునూరు సుబ్బరాయుడు,రిటైర్డ్ టీచర్ సుబ్బరాయుడు, రిటైర్డ్ టీచర్ రవి,చొక్కం శివ,మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 51 అర్జీలు

చిన్నమండెం డిసెంబర్ 6ప్రభాతవార్త:



భూసమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా శుక్రవారం కలిబండలో జరిగిన సదస్సులో 51 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై 21, పింఛన్లు, హౌసింగ్ తదితర సమస్యలపై 30 దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరకాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రానాయక్ విఆర్ఓ గంగాధర్, సర్వేయర్ శ్యామల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అనుసరించి నడుచుకోవాలి



వాల్మీకిపురం, డిసెంబర్ 06 ప్రభాతవార్త:

భారతీయ పౌరులుగా మనమంతా రాజ్యాంగాన్ని అనుసరించి నడుచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ దేశంలోని యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. అలాగే స్థానిక గాంధీబస్టాండ్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు, అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జోహార్లు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కేశవ రెడ్డి, ఇబ్రహిం, అబ్దుల్ కలీమ్, రఘు, శ్రీధర్రాయల్, నీళ్లభాస్కర్, రవి, సుధాకర్, చంద్రశేఖర్, విశ్వనాథ్, చికెన్మస్తాన్, క్రిష్ణమూర్తి, రాజేష్, శ్యాం, మధనమోహన్ రెడ్డి, సాధిక్, సైపుల్లా, శ్రీరాములు, రామక్రిష్ణారెడ్డి, మాలమహానాడు నాయకులు మహేష్, శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, అశోక్, శివ, సాయి, దిలీప్, చిన్న, బబ్లు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

రాయచోటి డిసెంబర్ 6 ప్రభాత వార్త



డా.బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాంగ బద్దంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు. భారత జాతిని జాగృత పరిచిన ఆదర్శమూర్తి, మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయశాస్త్ర నిపుణుడు, ఆర్థికవేత్త, సామాజిక శాస్త్రజ్ఞుడు, చరిత్ర కారుడు, రాజనీతి కోవిదుడుగా అంబేద్కర్ పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి,వారి ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు.

## రెండో పట్టణ ఎస్ఐగా గాయత్రి

మదనపల్లి క్రైమ్, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మదనపల్లె రెండో పట్టణ ఎస్ఐగా గాయత్రి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న రవి కుమార్ పిటిఎం మండలంకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మదనపల్లె 2టౌన్కు వచ్చినట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పిఎస్ పరిధిలో శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ముఖ్యంగా మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అనంతరం డిఎస్పి కొండయ్య నాయుడును కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

లక్కిరెడ్డిపల్లి : డిసెంబర్ 06 ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దప్పేపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అతి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. డి.ఆర్.డి.ఎ. పి.డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 6 నుండి 2025 జనవరి 8 వరకు 31 రోజులు రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందని ఈ కార్యక్రమంలో భూ సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, ఫ్రీ హోల్డ్ , మ్యుటేషన్, 22ఠి, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను పూర్తిగా రద్దు చేసి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించి భూ సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని వారికి అవగాహన కల్పించాలని యనమల మదనమోహన్ రెవెన్యూ సదస్సులో తెలిపారు. ఈ కార్యక్రమంల మండల రెవెన్యూ సిబ్బందితోపాటు గ్రామ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, కిట్టు, గోవిందు వెంకటేష్,కాలవ ఆనంద్, రెడ్డయ్యయాదవ్, రామాంజి యాదవ్, పెద్ద ఓబులేసు, రెడ్డయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ప్రతిపల్లెను అభివృద్ధి చేస్తాం

చమర్తి జగన్మోహన్ రాజు



వీరబల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త:

ప్రతిపల్లెను అభివృద్ధి చేయడమే ఎన్డిఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం వీరబల్లి మండలంలోని దిగువరాచపల్లి, వంగిమళ్ళ గ్రామ పంచాయతీలలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు ఆయన బీజేపీ, జనసేన నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డి, సురేంద్ర రడ్డి , శ్రీధర్ రెడ్డి. ఏంపీడీవో యస్.నూర్జహాన్, ఏఈలు నాగూర్ మీరా, ఇర్ఫాన్, సొసైటీ ప్రెసిడెంట్ రామ్మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రాజు, చిన్నమల్లయ్య యాదవ్, వార్డు మెంబర్లు సలీం, రామాంజులు, రఫీ, టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, శంకర్ రెడ్డి, నాగభూషణం యాదవ్, బీజేపీ మండల కన్వీనర్ నరేంద్ర, జనసేన నాయకులు గుగ్గిళ్ళ వెంకటేష్, ఖాన్ బాష, సుబ్బరాయుడు, భాషు, వెంకటరమణ, మాజీ సర్పంచ్ లు రాయవరం రఫీ, వెంకట్రామరాజు, భాస్కర్ రాజు, నేతి రమేష్ బాబు, నందకుమార్ నాయుడు, పెద్దివీడు ఈశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, సిద్దిరాజు, నాగప్పనాయుడు, సాయి పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఘన నివాళి

మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా

కడప కార్పొరేషన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కడప కలెక్టరెట్లోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర ఖురేషి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.అరిపుల్లా, టీడీపీ కార్యాలయ కార్యదర్శి ముక్తియార్, 28 డివిజన్ టీడీపీ నేత అబ్దుల్లా కలసి పూలమాలలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆరిపుల్లా మాట్లాడుతూ దేశంలో సర్వ ప్రజానీకం సమాన సౌభ్రాతృత్వంతో వెలుగొందాలని రాజ్యాంగం రచించారన్నరు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నిర్దేశించిన మార్గంలో పాలకులు ప్రజలెల్లరు పయనించినపుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు.

## అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :

ఏపీ రాష్ట్ర మాల మహానాడు విజయ శేఖర్ వర్గం రాయలసీమ అధ్యక్షులు జేష్ఠది భాస్కర్, గూడెం చెరువు సంపత్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం ప్రొద్దుటూరు నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి నందు సూపర్డెంట్ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత బేధాలు లేకుండా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగం అమలు ప్రతి ఒక్క వ్యవస్థ ఒక కార్యాలయం నందు ప్రతి ఒక్క అధికారులు ఆయనను గుర్తు చేసుకోవాలన్నారు. జోహార్ అంబేద్కర్ కార్యక్రమంలో ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు జేష్ఠది పవన్, కాంట్రాక్టర్ డానియల్, విజయ్, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు




పీలేరు డిసెంబర్ 6 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు పీలేరులో వైభవంగా జరిగాయి. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం పీలేరు పట్టణంలో ఎం.ఆర్.పి.ఎస్, భారతీయ అంబేద్కర్ సేన, మాల మహానాడు, బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్, విద్యార్థి సంఘాలు వేర్వేరుగా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాయి. ఈ పార్సెల్ సందర్భంగా ఎం.ఎస్.పి పీలేరు నియోజకవర్గం నాయకులు గండికోట వెంకటేష్, బాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి కృష్ణయ్య, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, భవన నిర్మాణ కార్మికుల సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బలరాం తమ తమ కార్యవర్గాలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

కేవీ పల్లి డిసెంబర్ 06 ప్రభాతవార్త:

కె.వి పల్లి లో ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అని కొనియాడారు. అటువంటి గొప్ప మహానుభావుడు ఆలోచన విధానంతో ఆశయాలు కొనసాగిస్తూ ముందుకు వెళ్ళినప్పుడే ఆయనకు నిజమైన నివాళిలు అర్పించినవాల్లం అవుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున మాజీ ఎంఎస్పి మండల నాయకులు శేషాద్రి, శ్రీనివాసులు, కిషోర్, నాయకులు మని, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

వాల్మీకిపురం, డిసెంబర్ 06 ప్రభాతవార్త:



ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా వాల్మీకిపురం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ సమీపంలోని సచివాలయం 3లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ మనోహర రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం 3లోని ఆధార్ కేంద్రంలో పేరులో మార్పులు చేర్పులు, పుట్టిన తేది, ఫోటో, సెల్ నెంబరు, అడ్రస్సు వంటివి మార్పులు చేసుకొనవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఆధార్ సేవలను పొందాలని సుచించారు.

# స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు రోల్ మోడల్ గా ఉండాలి



**రాయచోటి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు రోల్ మోడల్ గా ఉండి విద్యార్థులలో క్రమ శిక్షణ, దేశభక్తిని పెంపొందించడానికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువ జన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం గాలివీడు మార్గంలోని అర్చన కళాశాలలో స్కౌట్ మాస్టర్ లకు, గైడ్ కెప్టెన్‌ల ఏడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్‌లో చేరడం ద్వారా విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేకాక దీని ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సమకూరుతుందన్నారు. దీనితోపాటు విద్యార్థులలో మానసిక,శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవ, నైతిక విలువలు, మానవతా విలువలు పెంపొందడానికి స్కౌట్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు అందరూ సేవాభావం కలిగి క్రమశిక్షణతో పనిచేయాలన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు.

**జిల్లా కేంద్రంలో స్కౌట్ కార్యాలయం ఏర్పాటుకు వినతి**

నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని సమకూర్చేందుకు, భవనాల నిర్మాణానికి కృషి చేయాలని స్కౌట్ అధికారులు మంత్రికి విన్నవించారు. హార్సిలీహిల్స్ లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రంనందు ప్రస్తుతం ఉన్న భవనాలు కూలిపోయే దశలో ఉన్నందున నూతన భవనాల నిర్మాణానికి, సుందరీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయించాలని స్కౌట్ అధికారులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఇందుకోసం అవసరమైన నివేదిక తయారుచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జిల్లాలో స్కౌట్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని మంత్రి హామీ ఇచ్చారు

**గౌరవ వేతనం కోసం వినతి**

పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్ యూనిట్ లను నడుపుతున్న కబ్ మాస్టర్లకు, ఫ్లాక్ లీడర్లకు, స్కౌట్ మాస్టర్ లకు, గైడ్ కెప్టెన్లకు కనీసం 3,000 రూపాయలు గౌరవ వేతనం మంజూరుకు చొరవ చూపాలని మంత్రికి విన్నవించారు. కొత్త జిల్లాలలో స్కౌట్ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి నూతనంగా అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్లను నియమించాలని, తద్వారా స్కౌట్ అభివృద్ధి చెందుతుందని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ పాపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మోలాలి, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, స్కౌట్ అధికారులు, వివిధ మండలాల నుండి శిక్షణకు వచ్చిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.

# కడపకు తలమానికం శుభమస్తు షాపింగ్ మాలు

**షాపింగ్ మాల్లాంఛనంగా ప్రారంభించిన సినీనటి మీనాక్షి చౌదరి, ఎమ్మెల్యే ఆర్. మాధవి ఆకట్టుకున్న జబర్దస్త్ టీం.. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు..**





**కడప, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

జ్యోతి ప్రజ్వలన చేసి షాపింగ్ మాల్ను ప్రారంభిస్తున్న లక్కీ భాస్కర్ చిత్రం హీరోయిన్ మీనాక్షి చౌదరి,ప్రజలకు అభివాదం చేస్తున్న లక్కీ భాస్కర్ చిత్రం హీరోయిన్ మీనాక్షి చౌదరి, చిత్రంలో శుభమస్తు షాపింగ్ మాల్ యజమానులు బయ్యా శ్రీనివాసులు, బయ్యారవి. తలమానికంగా శుభమస్తు షాపింగ్ మాల్ నిలుస్తుందని, తిరుమల తొలి గడప కడప నగర నడిబొడ్డున 7వ బ్రాంచ్ ప్రారంభించడం సంతోషదాయకమని ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి, కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అర్. మాధవి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసుల రెడ్డిలు పేర్కొన్నారు. నగరంలోని ఎర్రముక్కపల్లె ఎస్.బి.ఐ. బ్రాంచ్ ఎదురుగా ఈ రోజు వందలాది మంది అతిథుల సమక్షంలో, వేలాదిగా తరలివచ్చిన ప్రజల ఆనందోత్సాహాల మధ్య పూజా కార్యక్రమాలతో లాంచనంగా ప్రారంభమైంది. షాపింగ్ మాల్ యజయానులు బయ్యా శ్రీనివాసులు, జయ్యా రవిలు సినీనటి మీనాక్షి చౌదరి, ఎమ్మెల్యే ఆర్. మాదవి. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డిలకు పూలబొకేలు అందించి ఘనంగా స్వాగతం పలకగా వారు జ్యోతి ప్రజ్వలనం చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ప్రతిష్ఠ పెరిగేలా. 300 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మాలు ఏర్పాటు చేసిన బయ్యా శ్రీనివాసులు, బయ్యా రవిలు అభినందనియులన్నారు. వారికి ఎటువంటి సహకారం కావాలన్నా అందజేస్తామన్నారు. షాపింగ్ మాల్ యజమానులు భయ్యా శ్రీనివాసులు, భయ్యా రవిలు మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలతో 7వ శాఖను కడపలో ప్రారంభించామన్నారు. రూ.99 నుంచి రెండు లక్షల వరకు చీరలు, సాధారణ ప్రజల నుంచి లక్షాధికారుల వరకు అందరికీ అందుబాటులో సరసమైన ధరలను నాణ్యమైన వస్త్రాలు విక్రయించడం మా ప్రత్యేకత అన్నారు. ఈ సందర్భంగా సినీనటి మీనాక్షి చౌదరి సందడి చేసింద్. షాపులో కలియతిరుగుతూషాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆర్. మాధవి, శ్రీనివాసుల రెడ్డి, యజమానులు భయ్యా శ్రీనివాసులు భయ్యా రవి వారి కుటుంబ సభ్యులు సీట్ ప్రదర్శిస్తున్న జబర్దస్త్ కళాకారులు బుల్లెట్ భాస్కర్, ఫైమా, వాటి రమేష్ అభిమానులతో సెల్ఫీ ఫోటోలు దిగింది. ఆమెను చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు. వేలాది మంది ప్రజలతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా జబర్దస్త్ టీం కళాకారులు బుల్లెట్ భాస్కర్, నాటి నరేష్, ఫైమా స్కిట్లతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భయ్యా రాణాప్రతాప్, రామరాజు కాటన్ ఫౌండర్, ఛైర్మన్ కె. ఆర్. నాగరాజన్, బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి, లయన్ కె. చిప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు తీర్చడానికే రెవెన్యూ సదస్సులు



**రామాపురం : డిసెంబర్ 06 , ప్రభాతవార్త**

రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని రామపురం తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు. మండలంలోని గోపగుడిపల్లి సచివాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో రైతులు తమ భూము సమస్యలు ఆన్లైన్లో ముటేషన్లు ఎక్కువగా అర్జీలు రైతుల నుంచి వచ్చాయని అన్నారు. మొత్తం 100 పైగా రైతులు భూ సమస్యలతో కూడిన అర్జీలను సదస్సులో ఇచ్చారని వాటిని త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. రైతులు ఎక్కువగా భూముల రీ సర్వేలో తమ భూములకు సంబంధించి కొలతలు తక్కువగా ఉన్నాయని ఒకరి భూమి మరొకరికి నమోదయాయని వాటిని పరిశీలించి బోగస్‌గా నమోదైన భూములను తొలగిస్తామన్నారు. అర్హులైన రైతులను గుర్తించి వారికి ఆన్లైన్. మ్యుటేషన్ చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మనీ. ఎండోమెంట్ డివిజనల్ ఇన్స్పెక్టర్ శివయ్య. గ్రామ నాయకులు చంద్రమోళి. తిమ్మారెడ్డి. రేఖం ఆంజనేయులు. రేఖం శివ. చిట్టి రెడ్డయ్య ముంగర సుబ్బయ్య. ఎస్ కిట్టయ్య.విశ్రాంతి ఎల్.ఐ.సి. చెంద్రయుడు.అక్కుల సి రాయుడు. లోకేష్.కొరివి ధనుంజయ. సుధాకర్ ఈశ్వరయ్య. వెంకటరామరాజు. గ్రామ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త);**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏ.యం.యల్.నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రజా ప్రతినిధుల సూచనలతో, ప్రత్యేక చొరవ తీసుకుని త్రాగు నీటి సమస్య పరిష్కరించినట్లు మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పురపాలక పరిధిలోని ఏ.యం.యల్.నగర్ లో త్రాగునీటి సమస్య వుందని కాలనీ వాసులు తన దృష్టికి తేవడంతో నీటి సరఫరా పై సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి కాలనీ వాసులు లకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దీంతో సమస్య పరిష్కారానికి ఏ.యం. యల్.నగర్‌కు పైప్ లైన్ వేయడం ద్వారా సుమారు 300 కుటుంబాలకు త్రాగు నీటి సమస్య తీరిందని స్థానికులు అన్నారు .గతంలో మునిసిపల్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసే వారన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి. మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో సత్వర పరిష్కారం



**చిట్వేలి,డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక రెవెన్యూ సదస్సులతో సత్వర పరిష్కారం లభిస్తుందని మండల ప్రత్యేక అధికారి గురు ప్రసాద్ అన్నారు. శుక్రవారం రాజగుంట గ్రామంలో ఎమ్మార్వో మోహనకృష్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. రెవిన్యూ,సర్వే పింఛన్లు,నూతన బియ్యం కార్డులు కలిపి 65 ఫిర్యాదులు తమకు అందాయని ఎమ్మార్వో మోహన్ కృష్ణ తెలిపారు. ఫిర్యాదులన్నింటినీ నమోదు చేసుకొని రసీదులు ఇచ్చామన్నారు. త్వరితగతిన వాటిని పరిష్కరిస్తామని తెలియపరిచారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహ, డిప్యూటీ తహసిల్దార్ సుమని, కార్యదర్శి రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారులు చంద్రశేఖర్, భాస్కర్, భుజంగరావు, ఉదయ్, అటవీ, దేవాదాయ, సబ్ రిజిస్టర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఇజాస్ మృతి బాధాకరం

**రాయచోటి డిసెంబర్ 6 ప్రభాతవార్త**

రాయచోటి ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు ఇజాస్ ఆకస్మిక మృతి బాధాకరం అని, ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోందని.. రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని మృతుడు నివాసంలో ఇజాస్ కుటుంబ సభ్యులను రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించి.. అంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆకతాయి చేష్టలు.. విద్య బుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి ప్రాణాలు కోల్పోవడానికి కారణం అవ్వడం బాధాకరం అన్నారు. ఇటువంటి సంఘటనలు విద్యార్థి లోకానికే చెడ్డ పేరు తీసుకువస్తుందన్నారు. ఈ సంఘటనంపై ముఖ్యమంత్రి సీరియస్ గా ఉన్నారన్నారు. ఇజాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉందని.. ఇజాస్ మృతికి గల కారణాలను సమగ్రంగా విచారణ చేపట్టి తెలుసుకుంటామన్నారు. ఉర్దూ పాఠశాల అందరితో ఆప్యాయంగా, మంచిగా మాట్లాడే.. ఒక మంచి ఉపాధ్యాయుని కోల్పోయిందని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఓదార్పును, తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుకుంటున్నామని తెలిపారు. అంతకు ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫోన్ చేసి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు అభిమానులు పాల్గొన్నారు.



## శబరిమలైకు పాదయాత్రగా వెళ్ళిన బాలుస్వామి

**మదనపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త :**

అయ్యప్పమాల ధరించిన టిడిపి సీనియర్ నాయకులు బాలుస్వామి శుక్రవారం శబరిమలైకు పాదయాత్రగా వెళ్ళారు. పట్టణంలోని బర్మావీదిలో ఉన్న సాయిబాబ ఆలయంలో బాలుస్వామి ఇరుముడి కట్టుకొని శబరిమలైకు పాదయాత్ర చేపట్టారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా బాలుస్వామి చేపట్టిన పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 41రోజులు అయ్యప్పస్వామి మాలదారణ ధరించి ఇరుముడి చెల్లించేందుకు అయ్యప్పస్వామి కొండకు పాదయాత్రగా వెళ్ళడం అభినందనీయమన్నారు. తానుకూడా రాష్ట్ర సరిహద్దు దాటేలోపు వంద కిలోమీటర్లు స్వామివెంట పాదయాత్ర చేపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదెళ్ళ విద్యాసాగర్, అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.



## రెవిన్యూ సదస్సు విజయవంతం



**సుండుపల్లి, నవంబర్6,ప్రభాతవార్త:**

మండలంలోని బూడిద గుంట రాచపల్లి సచివాలయం నందు గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించిన మండల ప్రత్యేక నోడల్ అధికారి జయరాముడు శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సులపై సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులకు ఉన్నటువంటి భూ సమస్యల పరిస్కారము కొరకు, గ్రామ పరిధిలో ఉన్నసమస్యలను పరిస్కరించే దిశాగా ఈ సదస్సులు ఉంటాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏరోజు వచ్చిన ఫిర్యాదులను ఆ రోజే పూర్తి చేసే దిశగా ఉండాలని విఆర్ఓలకు సూచించారు. మండలంలోని ప్రజలందరూ గ్రామ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు డిప్యూటీ తహశిల్దార్ రెడ్డన్న మాట్లాడుతు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అర్జీల పరిష్కారం కొరకు ప్రత్యేక కంప్యూటర్ టేబుల్ ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సంబంధించిన అన్ని రికార్డులను రెవెన్యూ సదస్సులకు తీసుకుపోవాలని విఆర్ఓలకు తెలిపారు.24 అర్జీలు వచ్చాయని వాటిలో రైతు పట్టా భూమిలో ఇతరులు ఆన్లైన్ చేసుకొన్నవి6,ఇంటి పట్టాలకు =5 అర్జీలు, పక్కగృహాలు మంజూరు కు =2 అర్జీలు, వంటరి మహిళ పెన్షన్ కొరకు =2 అర్జీలు, ఎండోమెంట్ భూమి=1 అర్జీ వచ్చాయని రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం నకు స్పెషల్ ఆఫీసర్ జయరాముడు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్, ఎండోమెంట్ జిల్లా అధికారి విశ్వనాథ్,వి ఆర్ ఓ బసయ్య గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**పీలేరు డిసెంబర్ 06 ప్రభాతవార్త:**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల. అమృత్ తేజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ దేశంలో రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు అమలుతోనైనా బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ ఆశించారన్నారు. ఎన్నికల సమయంలో దళితుల ఓట్ల కోసం అంబేద్కర్ ఆశయాలు అమలు చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసఫ్, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ నాయకులు వినోద్,ఇమ్రాన్, లోకేష్,శివ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ నేటి కర్తవ్యం

**బద్వేలు, డిసెంబర్ 6 (ప్రభాతవార్త);**



రాజ్యాంగ పరిరక్షణ నేటి కర్తవ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమనీ, దీనిని కాపాడుకోవడం మన అందరి కర్తవ్యం అని తులసి రెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్యుత రాజు , పగడాల నరసింహ, రఘురామిరెడ్డి, సాంబయ్య, సుధాకర్ రెడ్డి, అమర్, ఉత్తన్న, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి లక్ష్మినారాయణరెడ్డి సేవలు మరువలేనివి

**: పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి**





**బద్వేలు అర్బన్, డిసెంబరు 06 ప్రభాతవార్త :**

బీజేపీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డి తండ్రి రిటైర్డ్ ఆర్అండ్‌బి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పెద్దిరెడ్డి లక్ష్మినారాయణరెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డి, డాక్టర్ పద్మావతి కుటుంబ సభ్యుల సహకారంతో పట్టణంలోని పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తెలుగుగంగ కాలనీలోని ఆనందనిలయం నిరాశ్రయుల వసతిగృహంలోని వారికి స్వీట్లు, పండ్లు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో లక్ష్మినారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి మాట్లాడుతూ పెద్దిరెడ్డిలక్ష్మి నారాయణరెడ్డి వారి విధి నిర్వహణలో అందరితో కలిసిమెలిసి ఉంటూ ఎక్కడా ఎలాంటి మచ్చలేని వ్యక్తిగా పదవివిరమణ పొందిన అనంతరం వారి శేష జీవితం ఎంతో ఆనందంగా గడిపారని, పెన్షనర్స్ కార్యాలయంలో అందరిని ప్రేమ, ఆప్యాయతలతో పలకరిస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు వారి కుటుంబ సభ్యులు చేపట్టడం అభినందనీయమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. అనంతరం పెన్షనర్స్ కార్యాలయంలో ప్రత్యేక బోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డితో పాటు పెన్షనర్లు పాల్గొన్నారు.

## కడప బెంగుళూరు రైల్వేలైన్‌పై మరలా సర్వే

**సత్య సాయి జిల్లా మీదుగా నూతన రైలు మార్గం**

**ఎంపి మేడా రఘు ప్రశ్నతో రైల్వే మంత్రి ప్రకటన**



**రాజంపేట అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

కడపబెంగుళూరు కొత్త రైల్వే లైన్ పై రైల్వే మంత్రి కీలక ప్రకటన చేశారు. బుధవారం ఈ రైలు మార్గం పై రాజ్యసభ సభ్యులు వైసిపి మేడా రఘునాథరెడ్డి ప్రస్తావించారు. అందుకు స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కడపపెండ్లిమర్రి సెక్షన్ మధ్య లైన్ పూర్తి అయినట్టు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు 359 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కడపబెంగళూరు కొత్త రైల్వే లైన్‌పై వైఎస్సార్‌సీపీ ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వక జవాబు ఇచ్చారు. ఈ క్రమంలో మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ రైల్వే లైన్ కోసం రూ. 2706 కోట్లు ఖర్చవుతుందని, ఇప్పటివరకు రూ.359 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం అన్నారు .కడపపెండ్లిమర్రి సెక్షన్ మధ్య లైన్ పూర్తయిందని, రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కొత్త లైన్ కోసం సర్వే కోసం ఆమోదం తెలిపాం అన్నారు. ముద్దనూరుపులివెందులముదిగుబ్బశ్రీ సత్య సాయి ప్రశాంతి నిలయం మీదుగా కడప నుంచి ఈ లైన్ వెళ్తుంది అని కేంద్ర రైల్వే మంత్రి స్పష్టం చేశారు.

## ఎజాస్‌అహ్మద్ మృతిపై

# ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలి

**మంత్రికి పిడిఎస్‌యు రాష్ట్ర నాయకుడు వినతి**



**రాయచోటి డిసెంబర్ 6 ప్రభాతవార్త**

పాఠశాల జరుతున్న సమయంలో ఉపాధ్యాయుడుపై విద్యార్థులు దాడి చేసి చంపడం అనేది దారుణమైన ఘటన అని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి విధంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాయచోటి పట్టణంలో పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన ఘటనపై పూర్తి స్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టలేదన్నారు ప్రాథమికంగా విద్యార్థులు జులాయిగా తిరిగేవాళ్లు ఉండడం వల్లనే ఈ సంఘటన జరిగిందని, అయితే గంజాయి, ఇతర మాదకద్రవ్యాలుకు అలవాటు కారణం తెలుస్తుందని, దీనిపైన కూడా విచారణ చేపట్టాలన్నారు. పట్టపగలు ఇంత సంఘటన ఘటన జరుగుతుంటే ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని వారి పాత్రపైన విచారణకు ఆదేశాలు ఇవ్వాలని ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోని పునరావృతం కాకుండా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు పట్టణ నాయకులు మహేష్, రవీంద్ర, జాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**శ్రద్ధాంజలి ఘటించిన డిసిసి ప్రెసిడెంట్ ఎన్.డి. విజయ జ్యోతి**



**కడప కలెక్టరేట్ 06 డిసెంబర్ ప్రభాతవార్త**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని, శుక్రవారం కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విశేషాలను గుర్తుచేశారు. డాక్టర్ భీమ్రావ్ రాంజీ అంబేద్కర్ స్వాతంత్రం తర్వాత స్వతంత్ర భారతదేశ తొలి న్యాయమంత్రి అయ్యారని 1947 నుంచి 1951 వరకు పదవిలో పనిచేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలను పాటించడం ద్వారా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్పవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య సిటీ అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్ ఎఐసిసి కోఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**వాల్మీకిపురం, డిసెంబర్ 06 ప్రభాతవార్త:**

రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ పామిలేటి అన్నారు. శుక్రవారం మండలంలోని మూగలమర్రి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పామిలేటి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండిరగ్‌లో ఉన్న భూ సమస్యలు, రైతుల సమస్యలను తెలుసుకొని, వారి వద్ద నుంచి అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తోందని, ఎవరైనా భూములను ఆక్రమించినా, నిజమైన రైతులను బెదిరించే ప్రయత్నాలు చేసినా బాధితులు అధికారులను ఆశ్రయిస్తే అక్రమార్కులపై కేసులు నమోదు చేయడంతో పాటు ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి వెంకట్, ఆర్ఐ సుగుణ, సర్వేయర్ పూర్ణచంద్ర, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రాజంపేట రాజకీయ సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుపోయిన మేడా

**రాజంపేట,డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అమరావతి లోని ఉండవల్లి స్వగృహం నందు తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గం లోని రాజకీయ సమస్యలను మేడా విజయ శేఖర్ రెడ్డి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా సమస్యలన్నీ తీరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కరించుటలో నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రాజంపేట నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తేవాలని, తిరిగి పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలని మేడా విజయ శేఖర్ రెడ్డి కి సూచించారు ఈ భేటీలో లేబాక గ్రామ సర్పంచ్ లంకయ్య గారి నరసయ్య, టంగుటూరి ఎంపిటిసి భువనబోయిన పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

